9th - HAPPY - ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9 సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 332 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 13 ఆగష్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 332 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 13 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## అధికారులు తోలుబొమ్మలేనా...?




- ఇక్కడ పోస్టింగ్‌లు వేయాలన్నా... తీయాలన్నా తనదే హావా..?
- సబ్ రిజిస్ట్రారుకు పని రాదా..? అవునండి నిజమేనండి ఇక్కడ మాత్రం బెబ్బె..?
- రాజుగాడి కను సన్నల్లో తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్లు
- రామలక్ష్మణులిద్దరికీ పొర పొచ్చాలు ఏందుకోచ్చాయి..?
- తణుకులో ఉన్న చైన్ స్మోకర్ కి ఇక్కడి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌కు సంబంధం ఏమిటీ..?

**సబ్ రిజిస్ట్రారు ఆఫీస్ ఈ మాట వింటే ఎవరికైనా గుర్తోచ్చే ఒకే ఒక్క మాట అవినీతి.... అది ఏ స్ధాయిలో ఉందంటే ఏసీబీ రైడ్స్ ఒక పది జరిగితే ఆందులో ఒక కేసు మాత్రం సబ్ రిజిస్ట్రారు ఆఫీస్ ల నుంచే ఉంటుందంటే విషయం ఏంటో ఒకసారి అర్ధం చేసుకోవచ్చు.... ఇక ఏపిసోడ్-4 లోకి వస్తే అధికారులకు ఇక్కడ ఏమాత్రం పనిపై అవగాహన లేక పోయినా, ఉన్నతాధికారులు మాత్రం రిజిస్ట్రేషన్‌ల పై కనీస అవగాహన లేని వారిని రిజిస్ట్రారు ఆఫీస్‌లలో సబ్ రిజిస్ట్రారు గా పోస్టింగ్‌లు ఇచ్చి వారికి ఇలాంటి రాజుగాడ్ని అప్పజెప్పి దండిగా దండుకోమని వ్యవహరిస్తున్న ఉన్నతాధికారుల తీరుపై కూడా ప్రజల్లోత సందేహాలు మరింత పెరుగుతున్నాయి..?**

**ఎడిటర్, పెన్‌పవర్ తాడేపల్లిగూడెం ఆగష్టు12:**

వివరాల్లోకి వెళితే ఈ శాఖలో ఉన్నతాధికారులు సబ్ రిజిస్ట్రారు ఆఫీస్‌లలో పనిచేస్తున్న ప్రయివేటు వ్యక్తులకు తమ వంతు సహకారం పరోక్షంగా అందిస్తున్నారని, ఈ మొత్తం వ్యవహారం వెనుకుండి ఓ సబ్ రిజిస్ట్రారు నడిపిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం...?( ఆ చైన్ స్మోకర్ సబ్ రిజిస్ట్రార్ వ్యవహారం ఇంకోక ఎపిసోడ్‌లో మాట్లాడుకుందాం). అయితే ఇక్కడ ఇంకోక సమాచారం ఏంటంటే... అక్కడ కోంతమంది లేఖర్లు మనరాజుగాడికి ఇవ్వాలింది ఇచ్చుకుంటూ... సర్వే నెంబర్లు మార్చు కుంటూ...? దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని..? అలాంటి వ్యవహారల్లోనే దండిగా అక్రమంగా సోమ్ము సంపాదించి..? ఇలాంటి ప్రోపర్టీలు కొంటుంటాడని..? ఆ ఆఫీసులో ఎవరిని అడిగినా చెబుతారు..!ఆ అక్రమ సంపాధనకు గుర్తుగా ఒక ప్రోపార్టీని మా పాఠకులకోసం క్లూ గా ఇస్తున్నాం..! తన మెడలో ఉన్న ఆర్ అక్షరం...? తను కట్టుకున్న కలల సౌధం పై ఆర్ ఆక్షరం చూస్తే...? మీకేమనిపిస్తుందో మీ ఉహాకే వదిలేస్తున్నాం...! ఇక పోతే రాజుగాడి తమ్ముడు శ్యామ్ గాడి విషయానికి వద్దాం... అన్నకు తగ్గా తమ్ముడిగా ఆది నుంచి మన శ్యామ్‌గాడికి మంచి పేరే ఉండేది... సింపుల్ గా చెప్పాలంటే రాముడికి లక్ష్మణుడి లాంటివాడు (రాజుగాడికి శ్యామ్) మనకున్న వీశ్వాసనీయ సమాచారం ప్రకారం రామలక్ష్మణులిద్దరికీ ఓ వ్యవహార విషయమై పంపకాల్లో తేడా జరిగిందని... ఓ ప్రయివేట్ వ్యవహారంలో శ్యామ్ గాడి విషయం ఆఫీసు వరకు వస్తే...శ్యామ్‌గాడిని తీసివేసిన అధికారులు... రాజుగాడి విషయంలో తమకే ఏదో జరిగిపోయినట్టు ఆ శాఖ అధికారులు ఏందుకు ఇంత మదనపడిపోతున్నారో... ఆ పైవాడికే ఎరుక పైగా మరో రెండుమూడు రోజుల్లో సబ్ రిజిస్ట్రారులు ట్రాన్స్‌ఫర్లు ఉన్నాయని... వివరణ కోసం పెన్ పవర్ బృందం ఫోన్ లో సంప్రదించగా డి.ఆర్ కూడా ఫోన్‌కు అందుబాటులోకి రాకపోవడం కొసమెరుపు. సబ్ రిజిస్ట్రారుకు అన్ని తానై హెూల్ అండ్ సోల్ గా వ్యవహరించి తన మాటను నెగ్గించుకుని సర్వే నెంబర్లు మార్చి, దొంగ రిజిస్ట్రేషన్లు చేయించుకోవడంలో తనకు తానే సాటి, పూర్తిగా ఇక్కడి అధికారులను తోలు బోమ్మలను చేసి రాజుగాడు ఆడుతున్న అటకు... చెక్ పెట్టకుండా..! అండగా ఆ శాఖలో...తనకు లెఫ్ట్- రైటూ గా తన ఆరాధ్య గురువు శేఖర్, సొంత బావే వ్యవహారాలన్నీ చక్కబెడుతుండటంతో ఏదురు లేకుండా పోతుందని సమాచారం..? ఒక వేళ రాజుగాడు గీసిన గీత దాటితే పరిస్థితి ఏంటో గతంలో ఏసీబీ ట్రాప్ లో దొరికిన గునిపూడి రాజు, పితల శేఖర్, రెడ్డి శ్రీనివాస్, ఓ లావాదేవిల విషయంలో సస్పెన్షన్ కు గురైన జోస్యుల రత్న కుమార్ ను అడిగితే తెలుస్తుంది. తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీస్ నుంచి జిల్లా రిజిస్ట్రారు కు కూడా నెల వారీ మాముళ్లు..? ముడుపుల రూపంలో గట్టిగానే రాజు ఆండ్ కో...! ముట్టజెబుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి...! అందుకనే ఓ ప్రయివేటు వ్యక్తిని తీసేందుకు డి.ఆర్ కూడా ససేమీరా అన్నట్లు విశ్వాసనీయ సమాచారం..? చివరికి సోమవారం సబ్ రిజిస్ట్రారు ఉమా మహేశ్వరి కూడా తనకు తానే స్వచ్చందంగా సెలవు పెట్టుకుని ఇంటివద్దే ఉండిపోయిందంటే..? రాజుగాడి అడ్డా ఎలాంటిదో ఆ పై వాడికే తెలియాలి.

**తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీస్‌లో ఏ సబ్ రిజిస్ట్రారు హాయంలో ఏన్నెన్ని దొంగ రిజిస్ట్రేషన్లు మనరాజుగాడు చేయించాడో, ఆ దొంగ డాక్యుమెంట్స్ నంబర్లతో సహా... రానున్న ఎపిసోడ్‌లలో పక్కా ఆధారాలతో ఎక్స్‌క్లూజివ్‌గా పెన్ పవర్ పాఠకులకోసం...ఇప్పటికే విచారణ చేస్తూన్నాం... ఇప్పటికైనా ఈ శాఖ ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందిస్తారో... లేదో వేచి చూడాల్సిందే. వచ్చే సంచికలో... పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ టీం ఆన్ ఫీల్డ్. మరో ఎపిసోడ్ లో అన్ని ఆధారాలతో...**

**రాజు ఏ శేఖర్ ల చిట్టా ఎపిసోడ్ -5**

## తుంగభద్ర జలాశయానికి వరద



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కర్నూలు, ఆగస్టు 12 :** 69ఏళ్ల తుంగభద్ర డ్యామ్ చరిత్రలో ఫస్ట్‌టైమ్ ప్రమాదం జరిగింది. వరద ఉధృతికి 19వ గేట్ కొట్టుకుపోయింది. కొద్దిరోజులుగా ఇన్‌ఫ్లో పెరగడంతో క్రస్ట్‌గేట్లను ఎత్తారు అధికారులు. అయితే, రాత్రి 11గంటల సమయంలో

వివరాలు 2లో..

## ఆళ్ల నాని బాటలో మరికొంత మంది


**నాగేశ్వర రావు (నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు**



ఆళ్ల నాని వైసీపీని ఎందుకు వీడారు? జగన్ పట్టించుకోలేదా? ఇతరత్రా కారణాలు ఏమైనా ఉన్నాయా? ఇంతటి చిన్న వయసులో రాజకీయ సన్యాసం ఎందుకు తీసుకున్నారు? క్రియాశీలక రాజకీయాలకు ఎందుకు గుడ్ బై చెప్పారు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే హాట్ టాపిక్ గా మారింది. ఆళ్ల నాని అంటే విధేయత, వివాదాలకు దూరంగా ఉండడం, అధినేతపై అపార నమ్మకం, చిన్న వయసులోనే డిప్యూటీ సీఎం హోదా దక్కించుకోవడం? ఇవన్నీ సానుకూలతలే. అసలు ఆళ్ల నాని రాజీనామా చేయాల్సిన అవసరమే లేదు. పెద్ద వివాదాస్పదమైన నేత కూడా కాదు. ప్రత్యర్థులతో మితిమీరిన

వివరాలు 2లో..

## ఎటూ కాకుండా పోయిన బైరెడ్డి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కర్నూలు, ఆగస్టు 12 :** వైసిపి హయాంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హంగామా అంతా అంతా కాదు. మంచి మాస్ ఇమేజ్ తో యువతరానికి ఆదర్శం అన్నట్టు ఆయన వ్యవహార శైలి ఉండేది. చుట్టూ మంది మార్బలంతో సోషల్ మీడియాలో హైప్ క్రియేట్ చేసేవారు. నిత్యం యూట్యూబ్ చానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ నిత్యం ప్రచారంలో ఉండేవారు. యువనేత అంటే ఇలా ఉండాలి అనేటట్టు ప్రచారం కల్పించుకునేవారు.

వివరాలు 2లో..



## డోలీల్లో మోసుకొచ్చారు అనే మాట ఇకపై వినిపించకూడదు

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రభుత్వ ఆసుపత్రులను వైసీపీ సర్కారు భ్రష్టుపట్టించిందన్న చంద్రబాబు
- వైద్య, ఆరోగ్య శాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయాలని ఆదేశాలు

ఏపీ సీఎం చంద్రబాబు నేడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోనే బెస్ట్ హాస్పిటల్స్ గా ఏపీ ప్రభుత్వ ఆసుపత్రులు మారాలని అభిలషించారు. వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. టెలీమెడిసిన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. గత వైసీపీ సర్కారు ప్రభుత్వ ఆసుపత్రులను భ్రష్టుపట్టించిందని చంద్రబాబు ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత తప్పనిసరి

వివరాలు 2లో..

## హిండెన్ బర్గ్ రిపోర్టుపై ఇన్వెస్టర్లు బీ అలర్ట్



**న్యూస్ డెస్క్, పెన్‌పవర్ ఆగస్టు 12,** అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆగస్ట్ 10, 2024న ప్రచురించిన నివేదికలో తమపై చేసిన ఆరోపణలపై సెబీ ఛైర్ పర్సన్ మాధవిపురి బుచ్ స్పందించారు. ఆ నివేదికలో ఏ వాస్తవం లేది మాధవిపురి బుచ్ దంపతులు స్పందించారు. తమ జీవితం తెరిచిన పుస్తకం అన్నారు. మరోవైపు, ఆ రిపోర్టులో ఆరోపణలు ఎదుర్కొన్న అదానీ గ్రూప్ సైతం వాటిని

వివరాలు 2లో..

## భయం..భయంగా వైసీపీ నేతలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 12 :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి పార్లమెంటు ఎన్నికలతోపాటు మూడు నెలల క్రితం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధికార వైసీపీ ఘోరంగా ఓడిపోయింది. వైనాట్ 175 నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీని ప్రజలు కేవలం 11 స్థానాలకు పరిమితం చేశారు. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. కూటమికి ఏకంగా 166 సీట్లతో తిరుగులేని మెజారిటీ కట్టబెట్టారు. దీంతో ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీలో కీలకంగా వ్యవహరించిన నేతలంతా ఇప్పుడు సైలెంట్ అయ్యారు. కనీసం నియోజకవర్గాల్లో కూడా కనిపించడం లేదు. సొంత వ్యవహారాలు చక్కబెట్టుకుంటున్నారు. ఇక అధికార కూటమి నేతలు గతంలో తమను ఇబ్బంది పెట్టిన వైసీపీ నేతలు, కార్యకర్తలపై ప్రతీకారం తీర్చుకుంటున్నారు. దీంతో వైసీపీ నేతలు బెంబేలెత్తిపోతున్నారు. ఒకవైపు చూస్తే పార్టీకి గౌరవ ప్రదమైన సీట్లు లేవు.. ఇంకోవైపు అధికార కూటమి ఇరు రాష్ట్రంలో.. అటు కేంద్రంలో బలంగా ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు వైసీపీ తరఫునా మాట్లాడినా ఇబ్బందే అన్న భావనలోచాలా మంది సైలెంట్ అయ్యారు. ఇక అధికారం లేకుండా ఐదేళ్లు ఎలా ఉండాలన్న ఆలోచనతో చాలా మంది అధికార కూటమి

వివరాలు 2లో..

## సంపాదకీయం

# లీవ్ ఇండియా ఎందుకు...

విశ్లేషణ)
భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం.. ఇది ఎప్పటి నుంచో చదువుతున్నదే. ప్రపంచ దేశాలతో ఎన్నో విషయాల్లో పోటీ పడుతున్న భారత్ అభివృద్ధి చెందిన దేశం అని ఎప్పుడు అనిపించుకుంటుందోనని చాలా మంది ఎదురుచూస్తున్నారు. అంతరిక్షం, క్రీడలు, ఇతర విషయాల్లో భారత్ మిగతా దేశాల కంటే మెరుగైనప్రతిభను కనబరుస్తుంది. కానీ మానవ వనరుల అభివృద్ధి విషయంలో రోజురోజుకు క్షీణిస్తుంది. ఇది గ్రహించిన చాలా మంది తమ భవిష్యత్ కోసం దేశాన్ని విడిచి వెళుతన్నారు. ఉన్నత చదువులకోసమని విదేశాలకు వెళ్తున్న యువత అక్కడే సెటిలవుతోంది. ఇక్కడి నుంచి తమ కుటుంబాన్ని తీసుకెళ్లి విదేశీ పౌరులుగా మారుతున్నారు. ప్రస్తుతం పలు దేశాల్లో భారత్ సంతతికి చెందిన వారే మంచి పొజిషన్లో ఉన్నారు. ముస్ముందు మరింత మంది ఇలాంటి వారు కనిపిస్తారు. అయితే భారత్ నుంచి ఇలాంటి నైపుణ్యం ఉన్నవారు ఎందుకు తరలిపోతున్నారు? భారత్ లో ఉన్న మైనస్ ఏంటి? ఆ వివరాల్లోకి వెళితే..2024 కేంద్ర బడ్జెట్ ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ సందర్భంగా పన్ను విధానంలో మార్పులు చేశారు. స్టాండర్డ్ డిటక్షన్ రూ.50 వేల నంచి రూ. 75 వేలకు పెంచారు. ఇదే సమయంలో దీర్ఘ కాలిక పెట్టుబడులపై 12 శాతం, స్వల్ప కాలిక మూలధన లాభాలపై 20 శాతం పెంచారు. దీంతో చాలా మంది యువత ఈ పన్నుల భారం పడలేకపోతుందని తెలుస్తోంది. కొందరు ఉన్నతంగా ఎదగాలని చూసినా వారికి పన్నుల రూపంలో అడ్డు తగులుతున్నట్లు తెలుస్తోంది. మిగతా దేశాలతో పోలిస్తే భారత్ లో నైపుణ్యం కలవారు ఎక్కువ. అందుకే చాలా దేశాలు ఇండియాకు చెందిన వారు నియమించుకుంటున్నారు. భారత్ కంటే ఎక్కువ స్థాయిలో వేతనాలు అందిస్తూ పన్ను మినహాయింపు ప్రకటిస్తున్నారు.2023 లెక్కల ప్రకారం భారత్ నుంచి 13.2 లక్షల మంది 68 దేశాలకు ఉన్నత విద్యకోసం తరలివెళ్లారు. వీటిలో అత్యధికంగా కెనడాలో 4.27 లక్షల మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. ఆ తరువాత అమెరికాలో 3.51 లక్షలు, యూఏఈలో 2.47 లక్షలు, ఆస్ట్రేలియాలో 1.25 లక్షల మంది తరలివెళ్లారు. దశాబ్ద కాలంలో భారతీయ పౌరులపై ప్రభుత్వాలు అధిక పన్నుభారం వేస్తున్నాయి. కొందరు మెరుగైన ఉద్యోగాలు సాధించినప్పటికీ వారికి వచ్చే ఆదాయంలో పన్ను చెల్లించడమే ఎక్కువవుతోంది. ఈ కారణంగా విదేశాలకు వెళ్తున్నారు.ఇప్పటి వరకు విదేశాలకు వెళ్లిన వారు తమ కుటుంబాలను తీసుకెళ్తే 1 కోటి జనాభా తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా విదేశాల్లో చదివే విద్యార్థులు తమ విద్య కోసం రూ.33 కోట్లు వెచ్చిస్తున్నారు. భారత్ ఈ ఆదాయాన్ని కోల్పోతున్నట్లే చెప్పారు. అయితే మెరుగైన విద్య అందిస్తూ పన్నుల భారం తగ్గిస్తే ఈ ఆదాయం వచ్చే అవకాశం ఉందని కొందరు ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇక 2020లో భారత పౌరసత్వం వదులుకున్న వారి సంఖ్య 85,256. 2019లో ఇది 1,44,017. 2015 నుంచి 2020 మధ్య 8 లక్షల మందికి పైగా ప్రజలు భారత పౌరసత్వాన్ని వదులుకున్నారు. కరోనా వల్ల 2020లో ఈ సంఖ్య తగ్గినట్లుగా కనిపిస్తోంది. '2021లో విదేశాల్లో పౌరసత్వం తీసుకున్న వారి సంఖ్య పెరిగినట్లు కనిపించడానికి కారణం కరోనా. 2020లో కరోనా వల్ల సిటిజెన్‌షిప్ లభించని వారికి ఆ తరువాత ఏడాది లభించింది' అని విదేశీ వ్యవహారాల నిపుణుడు హర్ష్ పంత్ తెలిపారు చిన్నచిన్న దేశాలు కూడా వ్యాపారం చేసుకోవడానికి మంచి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఆయా దేశాల్లో ఇప్పటికే స్థిరపడ్డ బంధువుల సాయంతో కొందరు అక్కడకు వెళుతున్నారు' అని హర్ష్ పంత్ వివరించారు. జర్నలిస్ట్ అయిన హరేంద్ర మిశ్ర, 22 ఏళ్లుగా ఇజ్రాయెల్‌లో ఉంటున్నారు. తనకు భారత్‌తో చాలా ఎమోషనల్ అటాచ్‌మెంట్ ఉందని, అందువల్లే ఇండియా పౌరసత్వాన్ని వదులుకోలేక పోతున్నానని ఆయన అన్నారు. ఆయన భార్యది ఇజ్రాయెల్. వారి ఇద్దరు పిల్లలు అక్కడే పుట్టారు. వారికి ఆ దేశ పౌరసత్వం ఉంది.'ఇండియా పాస్‌పోర్ట్ వల్ల ఒక సమస్య ఉంది. చాలా దేశాలకు వెళ్లాలంటే వీసా తీసుకోవాల్సి ఉంటుంది. లండన్ వెళ్లాలంటే నేను తప్పకుండా వీసా తీసుకోవాలి. కానీ ఇజ్రాయెల్ పాస్‌పోర్ట్ ఉంటే వీసా అవసరం లేదు. వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా ఇక్కడ ఆఫీసు లేదు. స్టాంపింగ్ కోసం ఇస్తాంబుల్ పోవాల్సి ఉంటుంది. అక్కడికి వెళ్లి రావడానికి చాలా ఖర్చు అవుతుంది. నేను సెంటిమెంటల్‌గా భారత పౌరసత్వం ఉంచుకున్నా. కానీ దాని వల్ల నాకు అంతకు మించి పెద్ద ప్రయోజనం ఏమీ లేదు' అని హరేంద్ర మిశ్ర వివరించారు. ప్రస్తుతం భారత్ పాస్‌పోర్ట్‌తో వీసా లేకుండా 60 దేశాల వరకు వెళ్లొచ్చు. ఇతర దేశాల పాస్‌పోర్టులతో పోలిస్తే ఇది తక్కువే. పాస్‌పోర్ట్ ర్యాంకుల్లో 199 దేశాల్లో 87వ స్థానంలో భారత్ ఉంది.ఈ పన్ను విధానంలో మార్పులు తీసుకురాకపోతే ముస్ముందు భారత్ లో నైపుణ్యం కలిగిన విద్యార్థులు కనిపించరని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కొందరు కోరుతున్నారు

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు

# ఎటూ కాకుండా పోయిన బైరెడ్డి

- మొదటి పేజి తరువాయి
వైసీపీలోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్నారు. అయితే అదంతా గాలి బుడగే అన్నట్టు ప్రస్తుతం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పరిస్థితి మారింది. ఇప్పుడు ఆయనను పట్టించుకునే వారు కరువయ్యారు. వెంట నడిచేందుకు సైతం అనుచరులు ఇష్టపడడం లేదు. రాష్ట్రంలో వైసిపి ఓడిపోవడంతో ఒక్కొక్కరు సిద్ధార్థ రెడ్డిని వదిలేసి ఇతర పార్టీలో చేరుతున్నారు. చివరకు ఒంటరిగా మిగిలిపోయారు సిద్ధార్థ రెడ్డి. ఆయన పరిస్థితి చూసి అంతా జాలి పడుతున్నారు. సోషల్ మీడియాలో సైతం సెటైర్లు పడుతున్నాయి. వాస్తవానికి నందికొట్కూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం. అక్కడ పోటీ చేసే ఛాన్స్ సిద్ధార్థ రెడ్డికి దక్కలేదు. గత రెండుసార్లు అక్కడ వైసీపీ ఎమ్మెల్యే గెలిచేసరికి అది తన చలువే అన్నట్టు సిద్ధార్థ రెడ్డి వ్యవహరించేవారు. మొత్తం నియోజకవర్గంలో ఎమ్మెల్యేను డమ్మీ చేసి అంతా తానై వ్యవహరించేవారు. దానికి తోడు 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో శాప్ చైర్మన్ పదవి సిద్ధార్థ రెడ్డికి వరించింది. దీంతో రాష్ట్రస్థాయి నాయకుడిగా చలామణి అయ్యారు సిద్ధార్థ రెడ్డి. కానీ ఇప్పుడు పార్టీ ఓడిపోవడంతో, పవర్ చేజారిపోవడంతో చుట్టూ ఉండేందుకు కూడా ఎవరు ఇష్టపడడం లేదు.నందికొట్కూరులో ఒక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు సిద్ధార్థ రెడ్డి. అయితే ఆయన బలానికి మించి సోషల్ మీడియాలో ప్రచారం జరిగేది. ఓ రేంజ్ లో ఆయన గురించి ఎస్టాబ్లిష్ చేసేవారు. సోషల్ మీడియాలో హైప్ క్రియేట్ అయ్యేది. మరోవైపు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ప్రతినిధులను తన చెప్పు చేతల్లో ఉంచుకునేవారు సిద్ధార్థ రెడ్డి. వారంతా తనను చూసి, తన వెన్నంటి ఉండేవారని భావించారు. కానీ అధికారం దూరమయ్యేసరికి రెండు నెలల వ్యవధిలోనే ఒంటరిగా మిగిలారు సిద్ధార్థ రెడ్డినందికొట్కూరు మున్సిపాలిటీ నుంచి అప్పుడే టిడిపిలో చేరికలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ ఎన్నికల్లో నందికొట్కూరు లో వైసీపీకి ఏకపక్ష విజయం దక్కింది. మొత్తం 29 కౌన్సిలర్లకు గాను.. 21 మంది వైసీపీ నుంచి గెలిచారు. ఏడుగురు ఇండిపెండెంట్లు విజయం సాధించగా.. టిడిపి నుంచి మాత్రం ఒక్కరే గెలుపొందారు. దీంతో తన అనుచరుడు సుధాకర్ రెడ్డికి చైర్మన్ చేశారు సిద్ధార్థ రెడ్డి. ఇప్పుడు అదే సుధాకర్ రెడ్డి టిడిపిలో చేరుతున్నారు. తన వెంట మెజారిటీ కౌన్సిలర్లను తెలుగుదేశం పార్టీలోకి తీసుకెళ్తున్నారు. దీంతో నందికొట్కూరు మున్సిపాలిటీ ం

టిడిపి వశం అయ్యింది.బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కేవలం వైసీపీ ఇన్చార్జిగా కొనసాగారు. శాప్ చైర్మన్ గా మాత్రమే నామినేట్ అయ్యారు. కానీ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి బాబాయ్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి నంద్యాల ఎంపీగా గెలిచారు. ఎన్నికలకు ముందు టిడిపిలో చేరారు. నంద్యాల టికెట్ దక్కించుకొని ఎంచక్కా పార్లమెంట్ సభ్యురాలు అయ్యారు. కానీ వైసీపీ ఆవిర్భావం నుంచి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కనీసం ఎమ్మెల్యే కూడా కాలేకపోయారు. ఎన్నికల్లో జగన్ పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చారు. నందికొట్కూరు ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం నుంచి తను సూచించిన నేతకు జగన్ టిక్కెట్ ఇవ్వలేదు. తనకు సైతం ఇతర నియోజకవర్గాల్లో అవకాశం కల్పించలేదు. రెండిటికి చెడ్డ రేవడిగా మారిపోయారు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి.

# భయం..భయంగా వైసీపీ నేతలు

- మొదటి పేజి తరువాయి
పార్టీలవైపు చూస్తున్నారు. అయితే కూటమి నేతలు కూడా చేరికల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో కొందరు పూర్తిగా రాజకీయాల నుంచే తప్పుకుంటున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చారు. విపక్ష నేతలపై అక్రమంగా కేసులు పెట్టించారు. అరెస్టులు చేయించారు. మాట వినని వారిని అంతం చేశారు. దీంతో ఇప్పుడు అధికారంలోకి వచ్చిన టీడీపీ?జనసేన?బీజేపీ కూటమి నేతలు కూడా అదే పంథాలో ముందుకు వెళ్తున్నారు. ముఖ్యంగా వైసీపీ పాలనలో ఇబ్బంది పడ్డ టీడీపీ నేతలు తమను వేధించిన వారిపై కక్ష తీర్చుకుంటున్నారు. నాడు అధికారం ఉందని ఇష్టానుసారం వ్యవహరించిన, మాట్లాడిన నేతలు ఇప్పుడు వైసీపీలో ఉండడానికి కూడా భయపడుతున్నారు. దీంతో రాజకీయాల నుంచే తప్పుకోవాలని నిర్ణయించుకుంటున్నారు. ఎన్నికలకు మూడు నెలల ముందు టీడీపీని వీడి వైపీపీలో చేరిన విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని.. మొన్నటి ఎన్నికల్లో కూడా ఎంపీగా పోటీ చేశారు. సొంత సోదరుడి చేతిలో ఓడిపోయాడు. దీంతో ఇప్పుడు రాజకీయాల నుంచే తప్పుకున్నారు.ఇప్పుడు వైసీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆళ్ల నాని , ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ కూడా కేశినేని నాని బాటలో నడిచారు. ఏలూరు జిల్లా వైసీపి అధ్యక్ష పదవికి, నియోజకవర్గం ఇన్‌చార్జి పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల చేతనే వైసీపీకి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మాజీ మంత్రి మంత్రి ధర్మాన ప్రసాదరావు రాజకీయాల నుంచి తప్పుకోబోతున్నట్లు చెప్పగా, ఇటీవలే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు వైసీపీకి రాజీనామా చేశారు.

రాజకీయ ప్రత్యర్థులను వెంటాడి వేటాడాలనే జగన్ ఎంచుకున్న విధానం వలననే నేడు వైసీపి నేతలకు ఈ దుస్థితి కలిగిందని చెప్పక తప్పదు. ఇది వీళ్లకే పరిమితమయ్యే పరిస్థితి లేదు.. ఇప్పటికే కొడాలి నాని, రోజాతోపాటు చాలా మంది మాజీ మంత్రులు సైలెంట్ అయ్యారు. దీంతో రాబోయే రోజుల్లో చాలా మంది రాజకీయాల నుంచి తప్పుకోవడం ఖాయం. ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే.. అధికార కూటమిలోకి వెళ్లే అవకాశం ఉండేది. కానీ, ఎమ్మెల్యే పదవి కూడా లేకపోవడంతో అటు కూటమి పార్టీలు కూడా వీరిని పట్టించుకునే పరిస్థితి లేదు. ఇటు ఐదేళ్లు అధికార పార్టీ వేధింపులు ఎదుర్కొంటూ ఉండలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో చాలా మంది రాజకీయాలకు స్వస్తి చెబుతారని నిపుణులు పేర్కొంటున్నారు.

# తుంగభద్ర జలాశయానికి వరద

- మొదటి పేజి తరువాయి
19వ గేట్ కొట్టుకుపోయినట్టు గుర్తించారు. గేట్ చైన్‌లింగ్ తెగిపోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం డ్యామ్ నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మొత్తం గేట్లను 20 అడుగుల మేర ఎత్తారు. అయితే, వరద ఉధృతి తగ్గితే గేట్ రిపేర్‌పై ఫోకస్ పెట్టనున్నారు.కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరద కొనసాగుతోంది. అర్ధరాత్రి తుంగభద్ర డ్యాం 19వ గేట్ చైన్ వైర్ తెగిపోయింది. దీంతో అనుకున్న స్థాయికి మించి దాదాపు 35,000 క్యూసెక్కుల నీరు నదిలోకి ఎక్కువగా విడుదలవుతుంది. తుంగభద్ర డ్యామ్ కు మొత్తం 33 గేట్ లు ఉన్నాయి. 1953 నుంచి నీటిని నిలువ ఉంచుతున్న ఈ డ్యాంలో ఇలాంటి ప్రమాదం జరగటం ఇదే మొదటిసారి. గేట్ చైన్ తెగటం వలన ముంపు ప్రమాదం ఏమి లేదు కానీ నీళ్లు నదిలోకి వెళ్తున్నాయి. ఇలా డ్యామ్ గెట్ తెగిపోతే తాత్కాలికంగా "స్టాప్ లాక్ " గేట్ పెడతారు. స్టాప్ లాక్ గెట్ అంటే ఇనుప డోర్ లాంటిది. కింద నుంచి సెగ్మెంట్ లు పైకి పేర్చుకుంటూ వస్తారు. తుంగభద్ర డ్యాం స్టోరేజి కెపాసిటీ 105 టీఎంసీలు. ప్రస్తుతం డ్యాం పూర్తి స్టోరేజీతో నిండుకుండలా ఉంది. స్టాప్ లాక్ గేట్ పెట్టాలి అంటే నీటి లెవెల్ తగ్గాలి, కచ్చితమైన లెక్క లేదు కానీ కనీసం 30 టీఎంసీల కన్నా దిగువకు వస్తే కానీ స్టాప్ లాక్ పెట్టే అవకాశం ఉండకపోవచ్చు. తుంగభద్ర నుంచి వచ్చే నీరు కర్నూల్ జిల్లా సుంకేసుల బ్యారేజి దాటి అలంపూర్ వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. తుంగభద్ర మీద సుంకేసుల వద్ద కేసి కెనాల్ మొదలవుతుంది. బనకచెర్ల వద్ద తెలుగు గంగ, నిప్పులవాగు ఎస్కేప్ ఛానల్, ఎస్సార్బీసీ, జీఎన్ఎస్ఎస్ లతోపాటు కేసీ కెనాల్ లకు కూడా దాదాపు పూరి సామర్థ్యంతో నీళ్లు వదులుతున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ కూడా దాదాపు పూర్తి కెపాసిటీతో ఉన్నాయి. ఒక్క పులిచింతల మాత్రం 10 టీఎంసీ కుషన్ ఉంది. తుంగభద్ర నుంచి కనీసం 30 నుంచి 40 టీఎంసీల నీరు వచ్చే అవకాశముంది. కాబట్టి, అన్ని కాలువలకు ఫుల్ కెపాసిటీ తో నీళ్లు వదలాలి. తుంగభద్రా డ్యాం నుంచి మొదలయ్యే హెచ్ఎల్సీ, ఎలెల్సీ కాలువల కింది అనంతపురం, పశ్చిమ కర్నూల్ రైతులకు ఈ ప్రమాదంతో నష్టం జరుగుతుంది. మల్యాల వద్ద ఉన్న హంద్రీ-నీవా లిఫ్ట్ ను పూర్తి కెపాసిటితో ఆపరేట్ చేసి జీడిపల్లి, గొల్లపల్లి డ్యాములు నింపే ప్రయత్నం చెయ్యాలి ప్రమాద తీవ్రత తగ్గి అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

స్పందించిన మంత్రి పయ్యావుల కేశవ్

తుంగభద్ర జలాశయం లోని 19వ గెట్ వైర్ తెగిపోవడంపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించారు. అనంతపురం కర్నూలు జిల్లాలకు గుండెకాయ లాంటి తుంగభద్ర జలాశయంలో ఇలాంటి ప్రమాదం జరగటం రైతులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. డ్యాం కు సంబంధించి ఎంతో అనుభవం ఉన్న రిటైర్డ్ అధికారులతోనూ ప్రస్తుత అధికారులతోనూ చర్చించినట్లు తెలిపారు. వెంటనే నీరు వృథాగా నదిలోకిపోకుండా అవసరమైన చర్యలన్నిటిని త్వరగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఆదేశించిందని వెల్లడించారు. పురాతన డ్యామ్ కావడంతో లాక్ సిస్టం కూడా వేయడం కష్టంగా ఉందని అన్నారు.

# హిండెన్ బర్గ్ రిపోర్టుపై ఇన్వెస్టర్లు బీ అలర్ట్

- మొదటి పేజి తరువాయి
తీవ్రంగా ఖండించింది. ఉద్దేశపూర్వకంగానే హిండెన్ బర్గ్ రీసెర్చ్ తమ సంస్థపై మరోసారి నిరాధార ఆరోపణలు చేసిందని అదానీ గ్రూపు స్పష్టం చేసింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజా నివేదికపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా స్పందించింది. పెట్టుబడిదారులు ప్రశాంతంగా ఉండాలని, ఆ నివేదికను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఓ ప్రకటన విడుదల చేసింది.ఆగస్ట్ 10, 2024న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ విడుదల చేసిన నివేదికపై పెట్టుబడిదారులు అప్రమత్తంగా ఉండాలని, ఏ అనుమానం అక్కర్లేదని సెబీ పేర్కొంది. ఈ రిపోర్టులో వాస్తవాలు లేవని పేర్కొన్న సెబీ, మరోవైపు అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణ దాదాపు పూర్తి కావొచ్చిందని తమ ప్రకటనలో సెబీ తెలిపింది. '3 జనవరి 2024 నాటికి సెబి అదానీ గ్రూప్‌పై 24 ఇన్వెస్టిగేషన్స్ చేసి అందులో 22 పూర్తి చేసిందని సుప్రీం కోర్టు గుర్తించింది. సెబి పూర్తి స్థాయి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. తమ దర్యాప్తులో భాగంగా సెబీ 100 సమన్లు, సుమారు 1,100 లేఖలు, ఇమెయిల్స్ పంపింది. దర్యాప్తులో పలు నియంత్రణ సంస్థలు, ఏజెన్సీల సహకారాన్ని సైతం కోరింది. 300 డాక్యుమెంట్స్ లో దాదాపు 12,000 పేజీల విచారణ పత్రాలు రూపొందించాం.హిండెన్‌బర్గ్ ఏడాదిన్నర కిందట విడుదల చేసిన నివేదిక ఆధారంగా అదానీ గ్రూపుపై దర్యాప్తు కొనసాగుతోంది. సెక్యూరిటీస్ చట్టాల ప్రకారం వందల కొద్ది డాక్యుమెంట్స్ పరిశీలించాం. సంబంధిత వ్యక్తులు, కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి దర్యాప్తు కొనసాగించాం. హిండెన్ బర్గ్ సంస్థకు సైతం సెబీ నోటీసులు జారీ చేసింది. అన్ని వైపులా విచారణ చేయడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టాం. కానీ జూన్ 27, 2024న హిండెన్ బర్గ్ కు తాము జారీ చేసిన నోటీసుల హేతుబద్ధతను ప్రశ్నించడం సమంజసం కాదు. రెగ్యులేషన్స్ 2014కి సంబంధించి చేసిన సవరణలు సరైనవే. ఎవరికో లబ్ది చేకూర్చేందుకు సవరణలు చేయలేదు. ఇన్వెస్టర్లు, ప్రజలతో సంప్రదింపుల అనంతరం సెబీ బోర్డు సవరణలు చేస్తుంది. ఈ ప్రక్రియ పారదర్శకంగా జరిగింది కనుక సెబివెబ్‌సైట్‌లో వివరాలను ప్రచురించాం' అని సెబీ తాజా ప్రకటనలో పేర్కొంది.హిండెన్‌బర్గ్ తమపై చేసిన ఆరోపణలపై సెబీ ఛైర్ పర్సన్ మధాబిపురి బుచ్, ధావల్ బుచ్ స్పందించారు. గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ నిర్వహిస్తోన్న ఆఫ్ షోర్ బెర్ముడా, మారిషస్ ఫండ్స్ లో సీక్రెట్ పెట్టుబడులు పెట్టారన్న హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఆరోపణల్ని తీవ్రంగా ఖండించారు. తమ జీవితం తెరిచిన పుస్తకం అని, అదానీ గ్రూపులోగానీ, ఇతర సంస్థల్లో గానీ తమ ఇన్వెస్ట్‌మెంట్స్ ను సెబీలో బాధ్యతలు చేపట్టకముందే సంస్థకు పూర్తి వివరాలు ఇచ్చామన్నారు. అదానీ సోదరుడు వినోద్ అదానీ తమ స్టాక్స్ ధరలు అమాంతం పెంచడానికి ఉపయోగించిన సంస్థలలో తాము ఎలాంటి పెట్టుబడులు పెట్టలేదని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, దర్యాప్తు ముమ్మరం చేస్తున్నామని తమపై ఉద్దేశపూర్వకంగానే హిండెన్ బర్గ్ సంచలన ఆరోపణలు చేసినట్లు పేర్కొన్నారు.

# డోలీల్లో మోసుకొచ్చారు అనే మాట ఇకపై వినిపించకూడదు

- మొదటి పేజి తరువాయి
అని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా చికిత్స పొందే రోగులకు శుభ్రమైన దుప్పట్లు అందించాలని తెలిపారు. ఇక నుంచి ఎక్కడా కూడా ఆసుపత్రులకు రోగులను డోలీల్లో మోసుకొచ్చారు అనే వార్తలు వినపడకూడదని, ఫీడర్ అంబులెన్స్ ల ద్వారా రోగులను తరలించాలని చంద్రబాబు ఉద్ఘాటించారు. మండలాల వారీగా కిడ్నీ బాధితుల వివరాలు సేకరించాలని ఆదేశించారు. క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఇక, నకిలీ సదరం సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. అంగవైకల్యాన్ని నిర్ధారిస్తూ ఇచ్చే నకిలీ సదరం సర్టిఫికెట్లు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ సదరం సర్టిఫికెట్లపై పూర్తి సమాచారం సేకరించాలని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ, నకిలీ పత్రాల జారీకి అడ్డుకట్ట వేయాలని అన్నారు. అంగవైకల్యం ఉన్నవారికి వివిధ రూపాల్లో పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు.

# ఆళ్ల నాని బాటలో మరికొంత మంది

- మొదటి పేజి తరువాయి
శత్రుత్వం కూడా లేదు. అధికారంలో ఉన్నప్పుడుఅనవసర వ్యాఖ్యల జోలికి పోలేదు. ఇతరుల మాదిరిగా ప్రత్యర్థులను నిందించలేదు. అయినా సరే పార్టీని వీడారు. వేరే పార్టీలో చేరలేక రాజకీయ సన్యాసం చేశారు. యాక్టివ్ రాజకీయాలకు దూరమైనట్లు ప్రకటించారు. అయితే ఇందుకు కారణాలు మాత్రం తెలియడం లేదు. కానీ ముమ్మాటికీ జగన్ ఏ కారణం అన్న ఆరోపణ మాత్రం ఉంది. వాస్తవానికి జగన్ తన తొలి క్యాబినెట్లో ఆళ్ల నానిని తీసుకున్నారు. డిప్యూటీ సీఎం పదవి పోస్ట్ కట్టబెట్టారు. విస్తరణలో పదవి నుంచి తొలగించారు. అయినా ఆళ్ల నాని బాధపడలేదు. మొన్నటి ఎన్నికల్లో టిక్కెట్ విషయంలో సైతం జగన్ నాన్చుడు ధోరణితో వెళ్లారు. అయినా సరే ఎక్కడా అసంతృప్తి చెందలేదు. కానీ ఇప్పుడు వైసీపీ అధికారానికి దూరమయ్యేసరికి ఆళ్ల నాని రాజకీయాలకు గుడ్ బై చెప్పడం విశేషం.అయితే ఒక్క ఆళ్ల నాని మాత్రమే కాదు.. ఆయన బాటలో 30 నుంచి 40 మంది వైసీపీ నేతలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సినీ నటుడు అలీ వైసీపీతో తనకు సంబంధం లేదని ప్రకటించారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధాలు లేవని చెప్పుకొచ్చారు. విజయవాడ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన కేశినేని నాని అయితే క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. మద్దాలి గిరి, కిలారు రోశయ్య, సిద్ధా రాఘవరావు.. ఇలా నేతలంతా పార్టీని వీడుతున్నారు. అయితే పార్టీని వీడుతున్న

చాలామంది నేతలు క్రియాశీలక రాజకీయాలనుంచి దూరమవుతున్నట్లు ప్రకటించారు. అంటే ఎదుటి పార్టీలో అవకాశం లేకపోయి ఉంటుంది. లేకుంటే వైసీపీకి భవిష్యత్తు లేదన్న బెంగ అయినా ఉంటుంది. దీనివల్లే ఎక్కువమంది పార్టీకి గుడ్ బై చెబుతున్నారు కానీ.. రాజకీయాలు వదిలేశామని చెప్పుకొస్తున్నారుఅధికారం కోల్పోయిన తర్వాత అధినేత వైఖరిలో మార్పు వస్తుందని ఎక్కువ మంది భావించారు. తమ మాట వింటారని ఆశించారు. తమ అభిప్రాయాన్ని గౌరవిస్తారని అనుకున్నారు. ఈ విషయంలో జగన్ వైఖరి నచ్చకే ఆళ్ల నాని లాంటి నమ్మకస్తుడు.. వేరే పార్టీలో చేరక.. చేరలేక రాజకీయాలకు గుడ్ బై చెప్పారు. పార్టీ పరిస్థితి, స్థితిగతులపై ఆళ్ల నాని ఇచ్చిన సలహాలను కనీస పరిగణలోకి తీసుకోలేదు జగన్. ఆ పరిణామం తోనే ఆళ్ళ నాని పార్టీకి దూరమైనట్లు తెలుస్తోంది.పార్టీలో ఎవరు ఉంటారో.. ఎవరు ఉండరో

తెలియని పరిస్థితి. ఉన్నవారితో పార్టీని నడుపుకుంటానని జగన్ ధీమాతో ఉన్నారు. వైసీపీ ఏర్పాటు చేసినప్పుడు తాను, తనతో పాటు తన తల్లి విజయమ్మ మాత్రమే ఉన్నారన్న విషయాన్ని జగన్ గుర్తు చేస్తున్నారు. ఇద్దరితో ప్రారంభమైన వైసీపీ తొలుత బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. తరువాత అధికారంలోకి వచ్చింది. అటు తరువాత దారుణ పరాజయాన్ని మూటగట్టుకుంది. అయినా సరే జగన్ లో ధీమా కనిపిస్తోంది. తప్పకుండా అధికారంలోకి వస్తానని.. ఉన్నవారు ఉండొచ్చని.. ఇష్టం లేనివారు పార్టీ నుంచి వెళ్ళిపోవచ్చు అన్న భావనతో ఉన్నారు. ఈ క్రమంలో ఆళ్ల నాని లాంటి విధేయత కలిగిన నేతలు వదులుకున్నారు. ముస్ముందు ఆళ్ల నాని బాటలో మరి కొంతమంది వైసీపీ నేతలు పయనించనున్నట్లు తెలుస్తోంది.

# వైసీపీ రహస్య బంధాలు...


**నాగేశ్వర రావు (నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు**




ఏపీలో వైసీపీ నేతల వ్యక్తిగత వ్యవహారాలు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. కొద్ది రోజుల కిందట ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యవహారం దుమారం రేపింది. తాజాగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇంటి గుట్టు రచ్చకెక్కింది. వైసీపీలో ప్రముఖ నేతల భాగోతాలు ఇలా హైలెట్ అవుతూండటం ఆ పార్టీ ప్రతిష్టను మరింత డ్యామేజ్ చేస్తోంది. గతంతో పవన్ కళ్యాణ్ చట్టబద్ధంగా చేసుకున్న వివాహాలపై జగన్ సాగతీస్తూ మరీ సన్నాయి నొక్కులు నొక్కారు.ఇప్పుడు విజయసాయి , శాంతి .. దువ్వాడ శ్రీను, మాధురిల రహస్యబంధాలపై రచ్చ జరుగుతున్నా జగన్ నోరు తెరవడంలేదు. నిజానికి అవేమీ పెద్ద విషయాలు కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అసలు వారి గురించి తెలిసే జగన్ ప్రోత్సహించారని అందుకే ఇప్పుడు బయట పడుతున్నా ఆయన పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తుంది.జగన్‌కు అత్యంత సన్నిహితుడు, పర్సనల్ ఆడిటర్.. జగన్ ఏ–1గా ఉన్న అక్రమాస్తుల కేసుల్లో ఏ–2 నిందితుడిగా ఉన్న ఎంపీ విజయసాయిరెడ్డి వ్యవహారం ఇటీవల పెద్ద రచ్చకు దారితీసింది. దేవాదాయ శాఖ ఉద్యోగిని శాంతి భర్తే ఆయనపై స్వయంగా ఆరోపణలు చేశారు. తన భార్యకు పుట్టిన బిడ్డకు కారణం ఆయనేనని.. డీఎన్ఏ టెస్టులు చేయించుకోవాలని సవాల్ చేశారు. దానిపై వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విజయసాయితో అంటకాగిన శాంతి పెట్టిన మీడియా సమావేశం కూడా వైరల్ అయింది.విజయసాయి వ్యవహారంలో అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. అన్నింటికీ డీఎన్ఏ టెస్టుతో ఫైనల్ క్లారిటీ వస్తుందని అనుకున్నారు. కానీ విజయసాయిరెడ్డి అందుకు అంగీకరించలేదు. అయితే శాంతి భర్త మాత్రం అదే డిమాండ్ చేస్తూ వచ్చారు. చివరికి విజయసాయిరెడ్డి సుద్దపూసలా సోషల్ మీడియాలో వివరణ ఇచ్చారు. శాంతి చేసిన అన్ని రకాల సాయాలు కూతురిగానే భావించి చేశానని తాను వారింటికి వెళ్లి బిడ్డను ఆశీర్వదించానని.. తన ఇంటికి వస్తే బట్టలు పెట్టానని .. అంతే తప్ప మరేమీ లేదని తండ్రికూతుళ్ల బంధం కలిపేశారు. డీఎన్ఏ టెస్ట్ చేయించుకోవడానికి అంగీకరించకుండా ఆ 67 ఏళ్ల రాజ్యసభ సభ్యుడు లేనిపోని బంధాలు కలుపుతూ వివరణ ఇచ్చి.. సోషల్ మీడియాలో ఇప్పటికీ ట్రోల్ అవుతూనే ఉన్నారుఇక ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ సీరియల్ స్టార్ట్ అయింది. ఒక్క సారి జడ్పీటీసీగా గెలవడం మినహా ఇంకెప్పుడు ఎన్నికల్లో గెలవని దువ్వాడకు జగన్ ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారంటే.. వారిద్దరి సాన్నిహిత్యం అర్ధమవుతుంది. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, అచ్చెన్నాయుడులను టార్గెట్ చేయడంలో దువ్వాడ శ్రీనివాస్ ముందుంటారు. నోటికి ఏదొస్తే అది మాట్లాడేసే దువ్వాడ తీరే జగన్‌ని మెప్పించిందని చెబుతారు. అందుకే టెక్కలిలో అచ్చెన్నాయుడుపై పోటీకి వైసీపీ నుంచి ముగ్గురు నేతలు పోటీ పడినా జగన్ ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ వైపే మొగ్గుచూపారంటారు. టికెట్ ప్రకటన సమయానికే దువ్వాడ మరో మహిళతో వివాహేతర బంధం పెట్టుకోవడం వారి కుటుంబంలో చిచ్చుకు కారణమైంది. ఆ విషయాన్ని ఆయన భార్య వాణీ స్వయంగా వెళ్లి జగన్ దగ్గర పంచాయతీ పెట్టారు. దాంతో శ్రీనివాస్‌ని కాదని.. దువ్వాడ వాణిని టెక్కలి ఇన్చార్జ్‌గా ప్రకటించారు ? కానీ జగన్ చివరికి దువ్వాడ శ్రీనివాస్‌కే టిక్కెట్ ప్రకటించారు. ఇండిపెండెంట్‌గా పోటీకి సిద్ధమైన దువ్వాడ వాణిని బుజ్జగించారు. అంటే దువ్వాడ ఫ్యామిలీ సర్కస్ గురించి తెలిసి కూడా జగన్ ప్రోత్సహించారన్నమాట.దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం ఇప్పుడు మరింత ముదిరింది. దువ్వాడ శ్రీనివాస్‌కు పెళ్లయి ఇద్దరు కుమార్తెలున్నారు. ఒక కూతురి పెళ్లి కూడా అయింది. ఆయన వయసు కూడా అరవై ఏళ్లకు దగ్గర పడింది. ఇలాంటి సమయంలో ఆయన మరో మహిళతో సహజీవనం చేస్తున్నానని చెప్పకనే చెప్తున్నారు. పైగా అది తప్పని భావించడం లేదంట.. తప్పుగా ఎవరైనా భావిస్తే క్షమించమని చేతులు జోడిస్తున్నారు.ఇప్పటికే దువ్వాడ కుటుంబ కథాచిత్రమ్ రచ్చకెక్కి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. దువ్వాడ ఇంటి ముందు ఆయన కుమార్తెల నిరసనతో మొదలైన వివాదం ఇప్పుడు మరింత ముదిరింది. దాడులు, ప్రత్యారోపణలు వరకు వెళ్లింది. దువ్వాడ ఇంటి రచ్చ కంటిన్యూ అవుతూనే ఉంది. రెండ్రోజుల క్రితం దువ్వాడ ఇంటి ముందు ఆయన కుమార్తెలు ఆందోళన చేయగా.. ఇప్పుడు ఆయన భార్య వాణి వంతు. అర్ధరాత్రి దువ్వాడ ఇంటికి పెద్దకుమార్తె హైందవితో కలిసి వాణి వెళ్లారు. ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడున్న వారు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దువ్వాడ బయటకు రావాలంటూ రాత్రంతా వాణి అక్కడే బైఠాయించి నిరసన చేపట్టారు. వేరే మహిళతో ఉంటూ తమ గౌరవాన్ని, రాజకీయ జీవితాన్ని మంటగలిపారని మండిపడ్డారు.ఆ టైంలో దువ్వాడ వస్తూనే భార్య వాణిపై పరుష పదజాలంతో పేట్రేగిపోయారు. తిట్ల దండకంతో, బూతుపురాణంతో రెచ్చిపోయారు. గ్రానైట్ రాడ్‌తో భార్య, కూతురిపై దాడికి యత్నించారు. ఇరువర్గాల మోహరింపుతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కాగా..ఇంట్లోకి బలవంతంగా వచ్చే ప్రయత్నం చేశారంటూ వాణి, కుమార్తెలపై దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు తనపై దాడి చేశారంటూ వాణి కూడా కంప్లైంట్ చేశారు.ఈ ఎపిసోడ్ కొనసాగుతున్న సమయంలోనే.. మాధురి ఎంట్రీ ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్‌కు, తనకు మధ్య ఉన్నది స్నేహ బంధమే తప్ప మరేమీ కాదని స్పష్టం చేశారు ? వాణి తనపై లేనిపోని నిందలు వేసి రోడ్డుమీదకు లాగడం సరికాదన్నారు. శ్రీనివాస్‌తో తాను ఫ్రెండ్లీ రిలేషన్ షిప్‌లో ఉన్నానని? తాను ఒంటరిగా ఉన్నప్పుడు శ్రీనుకి దగ్గరయ్యాయని తమ బంధం మున్ముందు ఎటు దారి తీస్తుందో చూడాలని పద్ధతి చెప్పుకొస్తున్నారుతమ మధ్య రిలేషన్‌పై దువ్వాడ శ్రీను, మాధురిలు తమ స్టైల్లో క్లారిటీలు ఇచ్చేశారు. మొత్తానికి వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీను భాగోతం పెద్ద రచ్చకే దారితీస్తోంది. భార్యబిడ్డలపై రాడ్డుతో దాడి చేయాలని చూసిన ఆయన.. రెండేళ్లుగా వాణి తన భాగోగులు పట్టించుకోలేదని మీడియా ముందు తెగ బాధపడిపోతున్నారు. ఆస్తులన్నీ వాణి, పిల్లలకు రాసిచ్చేసానని ఇప్పుడు మాధురితో ఉన్న ఇంటిని కూడా ఇచ్చేస్తే తన పరిస్థితి ఏంటని విచిత్రంగా సభ్యసమాజాన్ని ప్రశ్నించారుదువ్వాడ వ్యవహారం మొదటి నుంచి తేడాగా ఉండటంతో మీడియా, సోషల్ మీడియాలో అందరూ హైలెట్ చేశారు. ఆయన కుటంబం కూడా మీడియా ముందుకు వచ్చి నిర్వాకాల గురించి బయట పెట్టింది. దువ్వాడ, మాధురి కలిసి దిగిన ఫోటోలు వైరల్ అయ్యాయి. ఫలితంగా ఇప్పుడు వైసీపీ పరువు మరింత దిగజారి పోతోంది. వైసీపీ అధినేత జగన్ ప్రత్యర్థుల పర్సనల్ లైఫ్‌పై విమర్శలే కాని.. తన పార్టీ నేతల వ్యక్తిగత ప్రవర్తనను అసలు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్లే పార్టీకి ప్రస్తుత దుస్థితి పట్టిందంటున్నారు.అంబటి రాంబాబు ఆడియో టేపులు బయటపడి పెద్ద దుమారం రేగింది. దాని తర్వాత కూడా ఆయనకు మంత్రి పదవి ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్ గురించి మొత్తం తెలిసిన తర్వాత కూడా ప్రోత్సహించారు. వైసీపీలో ఇలాంటి ఘన కార్యాలు చేసిన వాళ్లు చాలా మంది ఉన్నారని.. వారి వ్యవహారాలు వరుసగా బయటకు వస్తాయన్న ప్రచారం జరుగుతోంది? అధికారంలో ఉన్నప్పుడే అంబటి రాంబాబు ఆడియో టేపులు బయటకు వచ్చాయి. ఇప్పుడు అందరి వీడియో టేపులు బయటపడ్డా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు

# క్రైమ్ సిటీగా మారుతున్న టెంపుల్ సిటీ


**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ తిరుపతి, ఆగస్టు 12 :**
టెంపుల్ సిటీలో క్రైమ్ రేట్ పెరిగిపోవడంతో జనంలో ఆందోళన నెలకొంది. వరుస హత్యలు, దాడులతో ఆధ్యాత్మికతకు మచ్చగా మారుతోంది. ఈ మధ్య కాలంలో వరుసగా జరుగుతున్న ఘటనలు ఇందుకు అద్దం పడుతోంది. గంజాయి మత్తులోనే యువత నేరాలకు పాల్పడుతున్నట్లు స్పష్టం అవుతోంది. 4రోజుల క్రితం తిరుపతిలోని సుందరయ్య నగర్?లో మైనర్ బాలిక ప్రేమ వ్యవహారంలో జరిగిన ప్రేమోన్మాద దాడి టెంపుల్ సిటీని ఉలిక్కిపడేలా చేసింది. ఈ క్రమంలోనే డ్రగ్ కల్చర్ కొనసాగుతుందన్న విషయం వెలుగులోకి వచ్చింది. సుందరయ్య నగర్?లో ఒక మైనర్ బాలికపై జరిగిన దాడి గంజాయి మత్తులోనే జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే ఇప్పుడు టెంపుల్ సిటీలో చర్చగా మారింది. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను సుందరయ్య నగర్?కు చెందిన బాలు అనే యువకుడు ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేశాడు. అదే క్రమంలో జరిగిన దాడిపై బాలిక తల్లి సుందరి పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఉపాధి కోసం కువైట్?కు వెళ్లిన సుందరి మైనర్ కూతురు, కొడుకును సుందరయ్య నగర్?లోని తల్లి ముత్యాలమ్మ సంరక్షణలో పెట్టి చదివిస్తోంది. గత కొద్దికాలంగా సుందరయ్య నగర్?కి చెందిన బాలు అనే యువకుడు మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్నట్లు తెలుసుకుని.. సుందరి కుటుంబ సభ్యులు వారించే ప్రయత్నం చేశారు. కూతురు ప్రేమ విషయం తెలుసుకొని కువైట్ నుంచి తిరిగి వచ్చిన తల్లి సుందరి.. బాలు అనే యువకుడి నిర్వాకంపై నిలదీసింది. సుందరి కొడుక్కి, బాలు అనే యువకుడికి మధ్య ఈ వ్యవహారంపై ఘర్షణ కూడా జరిగింది. మైనర్ బాలిక ప్రేమ వ్యవహారం రెండు రోజుల క్రితం కత్తులతో దాడికి దారి తీసింది.



మైనర్ బాలిక అన్నకు.. బాలు బ్యాచ్ తో జరిగిన గొడవ కత్తిపోట్లకు దారితీసింది.మైనర్ బాలిక తల్లి సుందరి, మేనమామ సురేష్??, బాలు తమ్ముడు లోకేష్ కత్తిపోటుకు గురయ్యారు. ఇలా రెండు కుటుంబాల్లో ముగ్గురు గాయపడ్డారు.ఈ గొడవపై ఇరు వర్గాల ఫిర్యాదులతో తిరుపతి ఈస్ట్ పిఎస్ లో కేసులు కూడా నమోదు అయ్యాయి. అయితే మైనర్ బాలిక ప్రేమ వ్యవహారం, జరిగిన దాడులు గంజాయి మత్తు కారణమండ విమర్శలు ఉన్నాయి. గంజాయి, డ్రగ్స్ ముఠానే తన కూతురిని ట్రాప్ చేసేందుకు కారణమని తల్లి సుందరి అరోపిస్తోంది. అయితే అన్న బాలు బ్యాచ్ ఆగడాలను కూడా కొందరు వెలుగులోకి తెచ్చారు. మైనర్ బాలిక అన్న బాలుకు గంజాయి, డ్రగ్స్ అలవాటున్నట్లు ఆ బ్యాచ్ పై ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి వరుస ఘటనలు తిరుపతిలో భయాన్ని కలిగిస్తున్నాయి. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో డ్రగ్ కల్చర్ పెరిగిందని, గంజాయి మత్తుకు యువత బానిసవుతోందని కొందరు మహిళలు ఆరోపిస్తున్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తుంది. టెంపుల్ సిటీలో ఇలాంటి కల్చర్ వెంటనే నిరోధించాలంటున్నారు

స్థానికులు.ఇక పోలీసు యంత్రాంగం గంజాయి అమ్మకం, వినియోగాన్ని కట్టడి చేయలేకపోతోంది. విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న గంజాయిపై ఉక్కు పాదం మోపలేకపోతోంది. తక్కువ ధరకు ఈజీగా దొరుకు తుండడంతో మైనర్ల జీవితం కూడా గంజాయితో ముడి పడిపోతుంది. అరకు టు చెన్నై, వేలూరు, బెంగళూరు వయా రేణిగుంట, తిరుపతి మీదుగా జరుగుతున్న గంజాయి సప్లై ఇలాంటి ఘటనలకు కారణం అవుతోంది. దీంతో మైనర్లు, స్టూడెంట్లు డ్రగ్ కల్చర్?ను స్వాగతిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇలా గంజాయికి బానిసలు అవుతున్న యువతపై నిఘా పెట్టిన తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం కట్టడి చేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కూడా ఏర్పాటు చేసింది. అయితే ప్రజల సహకారం ఉంటే తప్ప నిర్మూలించలేమని చేతులెత్తేస్తున్న పరిస్థితి నెలకొంది. గంజాయి అమ్మకం, వాడకంపై సమాచారమిచ్చి సహకరించాలని స్థానికులను కోరుతోంది పోలీసు యంత్రాంగం.

# ఏపీలో నాలుగు ఎయిర్ పోర్టులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 12:** ఏపీలో మరో నాలుగు కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కానున్నాయి. మరో నాలుగుచోట్ల ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు కేంద్రం ప్రణాళికలు రచిస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్వయంగా వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట, చిత్తూరు జిల్లా కుప్పం, నెల్లూరు జిల్లాలోని దగదర్తి, గుంటూరు జిల్లా నాగార్జునసాగర్‌లలో కొత్తగా విమానాశ్రయాలను నిర్మించడంపై ఆలోచిస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు.. అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భోగాపురం విమానాశ్రయాన్ని కూడా 2026 జూన్ నెలలోపు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. ఆ ప్రకారమే పనులన్నీ వేగంగా జరుగుతున్నట్లు వివరించారు.మరోవైపు భోగాపురం విమానాశ్రయం పూర్తి అయితే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోతాయన్న మంత్రి... తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణంలో వేగం పెరిగినట్లు తెలిపారు. జీఎంఆర్, ఎల్అండ్‌టీ సంస్థలు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేస్తున్నాయని వివరించారు. జులై నెల నుంచి ఇప్పటి వరకూ భోగాపురం ఎయిర్‌పోర్టు పనుల్లో నాలుగు శాతం పురోగతి ఉన్నట్లు చెప్పారు. భోగాపురం విమానాశ్రయం పనులు ఇప్పటి వరకూ 36 శాతం పూర్తి అయ్యాయన్న మంత్రి రామ్మోహన్ నాయుడు.. గడువు కంటే ముందే ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తిచేస్తా?మని తెలిపారు. ప్రతి నెలా ఎయిర్‌పోర్టు పనులను పరిశీలిస్తానని అధికారులకు స్పష్టం చేశారు.మరోవైపు కేంద్రంలోని ఎన్డీఏ కూటమిలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉండటంతో పౌరవిమానయానశాఖ.. టీడీపీ ఎంపీ అయిన కింజరాపు రామ్మోహన్ నాయుడికి దక్కింది. దీంతో రాష్ట్రంలో అవసరమైన ఎయిర్‌పోర్టుల నిర్మాణం, విమానాశ్రయాల అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేసుకోవాలని టీడీపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే మంత్రి కూడా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల నిర్మాణంపై ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. ప్రతి నెలా పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న రామ్మోహన్ నాయుడు.. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుపైనా రామ్మోహన్ నాయుడు దృష్టిసారించారు. ఈ క్రమంలో దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్ ప్రాంతాల్లో నూతన విమానాశ్రయాల ఏర్పాటుపై ఆలోచనలు చేస్తున్నారు.

## రోజురోజుకీ పెరుగుపోతున్న వీధి కుక్కల బెడద



**మచిలీపట్నం, పెన్ పవర్ ఆగష్టు 12:** మచిలీపట్నంలో స్థానిక 2వ డివిజన్ మాచవరం రత్న హైస్కూల్ రోడ్డులోని దాదాపు పది కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి రోడ్డు మీద నడవాలంటే ప్రజానీకం భయభ్రాంతులకు గురవుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఏపీలో పొట్టిశ్రీరాములు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 12:**
తెలుగు రాష్ట్రాల్లోని విద్యాసంస్థల్లో విభజన చట్టం ప్రకారం పదేళ్లపాటు సాగిన ఉమ్మడి ప్రవేశాలకు జూన్ 2తో బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసిన ఈ రెండు విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ఈ ఏడాది జూన్ 2నాటికి పదేళ్లు పూర్తయినందున అవి ఏపీలో సేవలను నిలిపివేశాయి. ఈ క్రమంలో పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు తెలంగాణ ప్రాంతానికి మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఈ రెండు యూనివర్సిటీలలో ఈ విద్యాసంవత్సరం వరకు ప్రవేశాలను కొనసాగించాలని ఏపీ ఉన్నత విద్యాశాఖ ఇటీవల లేఖ రాసింది. దీనిపై ఇంతవరకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనరాలేదు. దీంతో ఏపీలోనూ తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసేందుకు ఉన్నత విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. రెండు యూనివర్సిటీల ఏర్పాటుకు అయ్యే ఖర్చు ఎంత? మానవ వనరులు ఎంత అవసరమవుతాయి లాంటి అంశాలను ఉన్నత విద్యాశాఖ లెక్కలోకి తీసుకుంటుంది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి ఏపీలో శ్రీశైలం, కూచిపూడి, రాజమహేంద్రవరంలలో పీఠాలు ఉన్నాయి. వీటిద్వారా 200 మంది విద్యార్థులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారు. రాజమహేంద్రవరంలో ఉన్న కేంద్రానికి దాదాపు 35 ఎకరాల స్థలం ఉంది. అక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందనేది ప్రభుత్వ యోచనగా తెలుస్తోంది. ఏపీలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలంటే దాదాపు 50 కోట్ల వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని వర్సిటీలో ఉన్న కోర్సులన్నింటినీ ప్రారంభించాలంటే 72 బోధన పోస్టులు, 115 బోధనేతర పోస్టులు భర్తీచేయాల్సి ఉంటుంది.ఏపీలో కొత్తగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి రూ.63.85 కోట్లకు పైగా నిధులు అవసరమవుతాయిని ప్రభుత్వం అంచనా వేస్తోంది. వర్సిటీలో 50 బోధన పోస్టులు, 68 బోధనేతర పోస్టులు అవసరమవుతాయి. ఇప్పటికిప్పుడు యూనివర్సిటీ ప్రారంభించాలంటే.. అద్దె భవనంలో ఏర్పాటు చేసి, నిర్వహించాల్సి ఉంటుంది. సార్వత్రిక విశ్వవిద్యాలయం తరఫున ఏపీలో 76 దూర విద్య కేంద్రాలు ఉన్నాయి. డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సుల్లో కలిపి ప్రస్తుతం లక్షన్నర మంది చదువుతున్నారు. ఏటా సుమారు 16 వేల మంది ప్రవేశాలు పొందుతున్నారు. ఫీజుల రూపంలోనే వర్సిటీకి ఏపీ నుంచి రూ.21 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది. ఏపీ స్టడీ సెంటర్లలో పని చేస్తున్న సిబ్బందికి జీతాల కింద రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5.40 కోట్ల వరకు చెల్లిస్తోంది.

## 50 రోజుల్లో 53 వేల ఫిర్యాదులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 12:** ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ (ఎన్డీఏ) కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజాదర్బార్ మొదలు పెట్టారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు.. వారి నుంచే ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. అందులో భాగంగానే మంత్రులు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వారానికి రెండ్రోజులు? టైమ్ టేబుల్ వేసుకుని మరీ ఉంటున్నారు. సీఎం చంద్రబాబు సైతం తనవంతుగా వెళ్లి ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు స్వీకరించారు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నడుస్తున్న ఈ ప్రజాదర్బార్‌కు పెద్ద ఎత్తున ఫిర్యాదులు పోటెత్తాయి. రాష్ట్ర నలుమూల నుంచి 50 రోజుల్లో 53 వేల ఫిర్యాదులు రావడం చర్చనీయాంశమైంది.ఇక ఈ ఫిర్యాదుల్లో ఎక్కువశాతం రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉన్నట్లు తెలుస్తోంది. భూ ఆక్రమణ కేసులు, భూ కబ్జా కేసులే అధికంగా ఉన్నట్లు సమాచారం. అలాగే గ్రామాల్లోని త్రాగునీటి సమస్యలపైనా పెద్ద ఎత్తున ఫిర్యాదులందినట్లు తెలుస్తోంది. మరోవైపు గత ప్రభుత్వంలో అక్రమ కేసులు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపైనా అర్జీలు అందినట్లు అధికారులు చెబుతున్నారు.ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను తీసుకొచ్చింది ఏపీ ప్రభుత్వం. ప్రజల నుంచి అందిన అర్జీని తక్షణమే ఆన్‌లైన్ చేసి.. సంబంధిత శాఖలకు వెంటనే పంపి సమస్య పరిష్కారం దిశగా అడుగులేస్తోంది. ఈ వ్యవస్థ కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోని సెకండ్ ఫ్లోర్‌లో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు సీఎం ఆదేశాలతో మంత్రులు సైతం ప్రజా ఫిర్యాదులను చాలా సీరియస్‌గా తీసుకుంటున్నారు. వెంటనే పరిష్కారమయ్యే సమస్యలను గంటల్లోనే పూర్తి చేస్తున్నారు.మొత్తంగా.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థనే తీసుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఇక ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు? సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరిస్తున్నారు. టెక్నికల్‌గా ఉన్న వారిని సంబంధిత శాఖలకు పంపిస్తున్నారు.

# దులీప్ ట్రోఫీకి నో ఛాన్స్.. రహానే, పుజారాలకు సెలక్టర్లు గుడ్ బై



భారత వెటరన్ ప్లేయర్లు.. టెస్ట్ స్పెషలిస్ట్ అజింక్య రహానే, చతేశ్వర్ పుజారా ఇకపై టీంఇండియాలో కనిపించడం కష్టంగానే కనిపిస్తుంది. దశాబ్దకాలంగా భారత టెస్ట్ జట్టులో కీలక పాత్ర పోషించి ద్రావిడ్, లక్ష్మణ్ వారసులుగా పేరు తెచ్చుకున్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి దేశాలలో భారత్ సాధించిన విజయాల్లో వీరు కీలక పాత్ర పోషించారు. మూడో స్థానంలో పుజారా అడ్డుగోడలా నిలబడితే.. ఐదో స్థానంలో రహానే నిలకడగా రాణించాడు. బాగా ఆడవుతూ టెస్టుల్లో వీరి స్థానం సుస్థిరం చేసుకున్నారు. పుజారా, రహానే లకు ప్రస్తుతం గడ్డు కాలం నడుస్తుంది. వీరు కంబ్యాక్ ఇవ్వడం కూడా కష్టంగానే కనిపిస్తుంది. తాజాగా సెలక్టర్లు వీరిని దులీప్ ట్రోఫీ కోసం పరిగణలోకి తీసుకోట్లేదని సమాచారం. దులీప్ ట్రోఫీ సెప్టెంబర్ 5 నుంచి అనంతపురం (ఆంధ్రప్రదేశ్)లో జరగనుంది. మొత్తం టోర్నీలో ఆరు మ్యాచ్ లు జరుగుతాయి. రోహిత్, కోహ్లితో పాటు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లను కూడా ఈ ట్రోఫీలో ఆడడం దాదాపుగా ఖాయమైంది.

దులీప్ ట్రోఫీకి వీరు ఎంపిక కాకపోతే వీరి టెస్ట్ కెరీర్ దాదాపుగా ముగిసినట్టే. 2023 దక్షిణాఫ్రికా టూర్ లో భాగంగా టెస్టు జట్టు నుంచి ఈ వెటరన్ బ్యాటర్లను సెలక్టర్లు తప్పించిన సంగతి తెలిసిందే. 2020 నుండి పుజారా ఫామ్ దిగజారుతూ వస్తుంది. గత నాలుగేళ్లలో ఈ వెటరన్ ప్లేయర్ 28 టెస్టు మ్యాచ్ లాడితే యావరేజ్ 30 కంటే తక్కువగానే ఉంది. కేవలం ఒకసారి మాత్రమే మూడంకెల స్కోర్ ను చేరుకోగలిగాడు. నిలకడగా రాణించలేకపోవడం పుజారాకు మైనస్ గా మారింది.

రహానే 2022 లో దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత పేలవ ఫామ్ తో టెస్టు జట్టులో స్థానం కోల్పోయాడు. అయితే ఐపీఎల్ లో అద్భుతమైన ప్రదర్శనతో డబ్ల్యూటీసీ ఫైనల్లో చోటు సంపాదించిన రహానే రెండు ఇన్నింగ్స్ ల్లో వరుసగా 89,46 పరుగులు చేశాడు. కెరీర్ గాడిలో పడిందనుకున్న సమయంలో జులైలో విండీస్ టూర్ లో జరిగిన టెస్ట్ సిరీస్ లో దారుణంగా విఫలమవడం రహానేకు ప్రతికూలంగా మారింది.

# భారత్‌కు కొద్దిలో పతకాలు ఎందులో.. ఎవరికి దూరమయ్యాయంటే..?




**న్యూస్ డెస్క్, పెన్‌పవర్ ఆగస్టు 12:** పారిస్ ఒలింపిక్స్ లో భారత్ వెంటుక్రవాసిలో కొన్ని పతకాలు కోల్పోవడం క్రీడాభిమానులను నిర్వేదానికి గురిచేసింది. అ పతకాలు కూడా భారత్‌కు వచ్చి ఉంటే పతకాల సంఖ్య ఇంకాస్త పెరిగేది. అయితే త్రుటిలో చేజారిన ఆ పతకాలు భారత రెండంకెల ఆశలను వమ్ము చేశాయి. మనూ బాకర్ మరో పతకం గెలిచే అవకాశాన్ని కొద్దిలో చేజార్చుకుంది. అర్జున్ బబుత కూడా అలాగే రజత పతకాన్ని చేజార్చుకున్నాడు. ఆర్చరీలో ధీరజ్-అంకిత, షూటింగ్‌లో అనంత్‌జీత్-మహేశ్వరి, బ్యాడ్మింటన్‌లో లక్ష్యసేన్.. బాక్సింగ్‌లో నిశాంత్ దేవ్, లవ్లీనా కూడా త్రుటిలో పతకాలను చేజార్చుకున్నారు. విశ్వ క్రీడల్లో నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో చేజారిన పతకాలు ఏడు ఉన్నాయి. ఈ పతకాలే భారత్‌కు వచ్చి ఉంటే పతకాల సంఖ్య రెండంకెలు దాటి ఉండేది. భారత్‌కు కొద్దిలో పతకాలు ఎందులో.. ఎవరికి దూరమయ్యాయంటే..?

**వినేశ్ ఫొగాట్..**

ఈ ఒలింపిక్స్‌లో భారత్‌ను తీవ్ర ఆవేదనకు గురి చేసి హృదయాన్ని ముక్కలు చేసింది ఏదైనా ఉందంటే అది భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటే. కేవలం వంద గ్రాముల బరువు ఎక్కువగా ఉందని వినేశ్‌పై వేటు పడడంతో పతకం దూరమైంది. ఇప్పుడు దీనిపై వినేశ్ కాస్‌లో అప్పీల్ చేసింది. తీర్పు 13న రానుంది. అదే వినేశ్ ఫైనల్ చేరితే బంగారు పతకం ఖాయమయ్యేదని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అయితే పతకం లేకుండా వినేశ్ నిష్క్రమించాల్సి రావడం తీవ్ర ఆవేదనను మిగిల్చింది.

**మీరాబాయ్ చాను**

మీరాబాయ్ చాను కూడా కాస్తలో పతకాన్ని చేజార్చుకుంది. టోక్యో ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచిన చాను... కేవలం కేజీ బరువు తేడాతో పతకాన్ని కోల్పోయింది. చాను 199కిలోలు ఎత్తి నాలుగో స్థానంతో నిలవగా... థాయ్‌లాండ్ లిఫ్టర్ సురోచన కాంబవో 200 కేజీలు ఎత్తి కాంస్యాన్ని దక్కించుకుంది. అంటే కేజీ తేడాతో భారత్‌కు పతకం చేజారిందన్నమాట.

**అర్జున్ బబుత**

విశ్వక్రీడల్లో పురుషుల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో అర్జున్ బబుత కూడా వెంట్రుక వాసిలో పతకాన్ని కోల్పోయాడు. కేవలం 1.4 పాయింట్ల తేడాతో కాంస్య పతకాన్ని చేజార్చుకున్నాడు.

**లక్ష్యసేన్**

ఈ ఒలింపిక్స్‌లో అద్భుతంగా ఆడి పతకంపై ఆశలు రేపిన లక్ష్యసేన్ కీలక మ్యాచ్‌లో చేతులెత్తేశాడు. కాంస్య పతకపోరులో తొలి సెట్ గెలిచి మంచి ఊపు మీద కనిపించిన లక్ష్య.. ఆ తర్వాత ఒత్తిడికి చిత్తయ్యాడు. దీంతో మరో పతకం చేజారింది.

**మరికొందరు కూడా..**

పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన మనూ బాకర్ కూడా మూడో పతకం సాధించే అవకాశాన్ని కొద్దిలో చేజార్చుకుంది. 25మీటర్ల పిస్టల్ విభాగంలో మనూ బాకర్ నాలుగో స్థానంలో నిలిచి మూడో పతకాన్ని చేజార్చుకుంది. యువ షూటర్లు మహేశ్వరి చౌహాన్, అనంత్‌జీత్‌సింగ్ నరుక, ఆర్చరీలో బొమ్మదేవర ధీరజ్, అంకిత భకత్, రెజ్లింగ్‌లో రితికా హుడా కూడా కొద్దిలో పతకాలు చేజార్చుకున్నారు.

# పెళ్లి కూతుళ్లుగా మారిన హీరోయిన్లు

## వైట్‌లో గార్జియస్ కావ్యా థాపర్ విజన్





వధువుగా అలంకరణ.. పెళ్లి రోజు ఆమె జీవితంలో అత్యంత అరుదైన క్షణం. వధువు వేషధారణలో సంపూర్ణంగా ఉత్తమంగా కనిపించడం ఒక ప్రతిష్టాత్మకమైన క్షణం. అమెజాన్ ఒరిజినల్ సిరీస్ - మేడ్ ఇన్ హెవెన్ - ఆమె(స్త్రీ) జీవితంలోని ప్రత్యేక సందర్భాన్ని తెరపరిచే ఒక వేదిక. మోస్ట్ అవైటెడ్ సీజన్ 2 ట్రైలర్ లాంచ్‌కు ముందు సిరీస్‌లోని వధువులు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ప్రేక్షకుల నిరీక్షణలో ఉద్విగ్నతను పెంచారు. అందమైన వధువుల వీక్షణ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అంతా. మృణాల్ ఠాకూర్, రాధికా ఆప్టే, షిబానీ దండేకర్, సారా జేన్-డయాస్, నైనా సరీన్, ఎల్నాజ్ నోరాజీ, కల్లిరోయ్ ట్జియాఫెటా, జైన్ మేరీ ఖాన్, షీనా ఖలీద్ వంటి అందమైన వధువుల ప్రత్యేక చిత్రాలతో ప్రైమ్ వీడియో వీక్షకులను ఆటపట్టిస్తూ టీజర్ ని విడుదల చేసింది. ఈ సీజన్‌లో వధువులుగా నటించిన నటీనటుల కథ ఎలా సాగుతుంది? అనే ఊహాగానాలతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. మేడ్ ఇన్ హెవెన్ సీజన్ 2ని ఎక్సెల్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ - టైగర్ బేబీ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించాయి. నిత్యా మెహ్రా, అలంకృత శ్రీవాస్తవ, నీరజ్ ఘైవాన్‌లతో కలిసి రీమా కగ్టి - జోయా అక్తర్‌లు రూపొందించారు. ఈ జోడీ స్వయంగా దర్శకత్వం వహించారు. శోభితా ధూళిపాళ , అర్జున్ మాథుర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ ధారావాహికలో జిమ్ సర్భ్, కల్కి కోచ్లిన్, శశాంక్ అరోరా, శివాని రఘువంశీ, విజయ్ రాజ్, మోనా సింగ్, ఇష్వాక్ సింగ్, త్రినేత్ర హల్దార్ తదితరులతో పాటు కొత్త తరం తారలు నటించారు. 7-ఎపిసోడ్ ల సిరీస్ భారతదేశంలోని ప్రైమ్ వీడియో లో ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు భూభాగాల్లో ఆగస్టు 10 నుండి ప్రత్యేకంగా ప్రీమియర్ అవుతుంది.

## రాశి ఖన్నా యొక్క అద్భుతమైన క్లిక్‌లు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com